# అడల్ట్స్ ఓన్లీ కథ



''చినుకుల్ని చేరి, తొలిరేయి పాన్పుగా మారి, వయ్యారాల ముసురు ముసుగేసి రారమ్మని, రారా రమ్మని పిలిచి మురిసేవేళ.. అభ్యంగనమై మనం.. మనసును పరిచి, తనువును చుట్టి, తమకాల గమకాలతో తారట్లాడే వేళ.. చిరపుంజీ.. మా ప్రథమ సమాగానికి నువ్వే సాక్షి..''

★ ★ ★

''ఆర్యూ మ్యాడ్..'' కోపంగా అడిగాడు అనిరుద్ర.

''అఫ్‌కోర్స్..'' కార్తికేయ చాలా సింపుల్‌గా బదులిచ్చాడు.

''లేకపోతే ఏంటి నువ్వడిగేది..కృత్రిమ వర్షం కురిపించాలా.. మేఘమథనం జరగాలా.. దానికెంత ఖర్చవుతుందో తెలుసా.. ఏ పర్మిషనూ లేకుండా నువ్వు డబ్బులు యిచ్చి, వర్షం కురిపించేయమనగానే సైంటిస్టులు మీ యింటికి వచ్చేస్తారా?''

''పోనీ, వాళ్ళెలా వస్తారో చెప్పు.. బ్యాంకులో డబ్బుంది.. నా మనసులో మనోజ్ఞ కోరిక తీర్చాలనే కోరిక వుంది..''

## హనీమూన్
## 365 Days Romance

''అసలు నీకేమైందిరా.. అది చాలా కాస్ట్‌లీ ఎఫయిర్.. అంతేకాదు.. కుదిరే పని కూడా కాదు. హెలికాప్టర్ ద్వారా.. కొన్ని రకాల రసాయనాలు మేఘాల మీద చల్లాలి. దానికి సంబంధించి పరిశోధన జరగాలి. చాలా పెద్ద ప్రాసెస్ అనుకో..''

''అయినా సరే నువ్వు వీలవుతుందో లేదో.. కనుక్కో'' కార్తికేయ చాలా కూల్‌గా చెప్పాడు.

''నీకు నిజంగా పిచ్చెక్కిందిరా..'' అనిరుద్ర స్ట్రయిట్‌గా మొహమ్మీదే అనేసాడు.

''థాంక్యూరా.. థాంక్స్ ఫర్ యువర్ కాంప్లిమెంట్స్.. నాకు అర్జంటుగా వర్షం కురిసే ఉపాయం చెప్పు..''

అనిరుద్ర ఒక్క క్షణం పిచ్చి చూపులు చూసాడు. ఎండలతో మండే మే నెల అది.. ఈ టైంలో వర్షం?

''అసలు విషయం ఏమిటో చెప్పరా..'' అనిరుద్ర ఆ షాక్ నుంచి కొద్ది కొద్దిగా కోలుకోవడానికి అడిగాడు.

సరిగ్గా గంటక్రితం కార్తికేయ అనిరుద్ర దగ్గరికి వచ్చాడు. అనిరుద్ర జర్నలిస్ట్.... తనుండే కాలనీలో వర్షం కురవాలని.. సైంటిస్టులు మేఘమథనం ద్వారా.. కావల



సిన ప్రాంతంలో వర్షం కురిపిస్తారు కాబట్టి.. తమ ఏరియాలో వర్షం కురిసేలా.. ఎంత ఖర్చయినా ఏర్పాటు చేయమని చెప్పాడు.

అనిరుద్ర కార్తికేయ వంకే చూస్తున్నాడు.

''అసలు విషయం ఏమిటో చెబితే నీ సమస్యకు పరిష్కారం ఆలోచిస్తా'' అనునయంగా అన్నాడు అనిరుద్ర.

''నా సమస్యకు పరిష్కారం నాకు అర్జంటుగా వర్షం కావాలి'' చెప్పాడు కార్తికేయ.

''ఒరే..ఈమధ్య వర్షం సినిమా గానీ చూసావా?''

''నేను మనోజ్ఞను పెళ్ళి చూపుల్లో చూసేక, సినిమాలు చూడ్డం మానేసాను. మొన్న మూడుముళ్లు వేసేక, టీవీ చూడ్డం మానేసాను.''

''మరిప్పుడు ఏం చూస్తున్నావేంటి?''

''మనోజ్ఞను''

''ఇప్పుడు కూడానా?''

''అవును. నీ మొహంలో మనోజ్ఞను చూస్తున్నాను. నీ టీవీలో మనోజ్ఞను చూస్తున్నాను. ఈ సృష్టిలో ప్రతీప్రాణిలోనూ మనోజ్ఞను చూస్తున్నాను'' ట్రాన్స్‌లో వున్నట్టు అన్నాడు కార్తికేయ.

''నీకు నిజంగా పిచ్చెక్కిందిరా..మనోజ్ఞ పిచ్చి''

''థాంక్యూరా.. పిచ్చికి ముందు మనోజ్ఞ పేరును చేర్చినందుకు'' అనిరుద్ర పేపర్ వెయిట్‌ని తలకేసి బాదుకోవాలన్న కోరికను అణుచుకున్నాడు.

''ఒరే అనూ..మనోజ్ఞతో లంచ్‌కు ఇంటికే వస్తానని చెప్పాను. ఈవినింగ్‌లోగా ఏదైనా ప్లాన్ ఆలోచించరా..ఇది నాకు లైఫ్ అండ్ ఫస్ట్‌నైట్ ప్రాబ్లంరా'' చెప్పి బయటకు నడిచాడు.

***

కారు డ్రైవ్ చేస్తూంటే రోడ్డుకు అడ్డంగా నిలబడి, రెండు చేతులు చాచి, తనను ఆహ్వానిస్తున్న మనోజ్ఞే కనిపిస్తోందతనికి. అతని కాలు యాక్సిలేటర్‌ని నొక్కింది.

ఇంట్లోకి అడుగుపెట్టగానే మనోజ్ఞ ఎదురొచ్చింది. రెండు చేతులు అతని చుట్టూ వేసి, అతడ్ని హత్తుకుంది.

''మనూ..''

''అబ్బ..మూడు గంటలు.. నూట ఎనభై నిమిషాల పదివేల ఎనిమిది వందల క్షణాలు.. వెయిట్ చేసాను..''

అతనిలో ఎండలో వచ్చిన ఫీలింగ్ కలుగలేదు. ఒకేసారి ఆకాశం మేఘావృతమై... చల్లగాలి శరీరాన్ని చుట్టుముట్టేసిన ఫీలింగ్.

ఆమె టచ్‌లో డెప్త్ కనిపించింది. బలంగా చుట్టేసింది. తమ మధ్య గాలి కూడా చొరబడకూడదన్నంత స్వార్థంగా చుట్టేసింది. అప్రయత్నంగా..ఊహూ.. ప్రయత్నపూర్వకంగానే అతని చేతులు ఆమె నడుంని చుట్టేసాయి.

''పోనీ..ఒట్టు గట్టున పెట్టి తప్పు చేసేద్దామా..'' గుసగుసగా అన్నాడు అనిరుద్ర.

''మీ యిష్టం'' అంది యిష్టాయిష్టాల మధ్య 'అయిష్టాన్ని' వ్యక్తపరుస్తూ.

ఒక్క క్షణం ఊపిరి బిగపట్టి వదిలి, ఆమెను గట్టిగా హత్తుకున్నాడు. ఆమె ఉచ్ఛ్వాస నిశ్వాసాలు అతని శరీరాన్ని కోరికల కొలిమిలో కాలుస్తున్నాయి. ఆమె మొహం అరుణ వర్ణమై ఆమె కోరిక అర్ణవమంత విస్తరించింది.

ఒక్క క్షణం ఆమెనుంచి విడిపడ్డాడు. ఆ క్షణమాత్ర వియోగమే తనను గాయపరిచినట్టు ఆమె మొహం కందిపోయింది.

***

ఏ.సి. చల్లదనం కూడా అతనికి హాయిని ఇవ్వడం లేదు. కార్తికేయ పెళ్ళయి సరిగ్గా ఆ వేళ్టికి ఆర్రోజులు.. మొదటిరాత్రి ముచ్చట ఛాన్స్ తమకే యిచ్చేసి, తమని ఒంటరిగా వదిలేసి వెళ్ళారు తల్లిదండ్రులు.

అతనికి ఫస్ట్‌నైట్ గుర్తొచ్చింది. మనసులే తప్ప, తనువులు కలవని రాత్రి అది.

***

ఆమె పాల్గ్లాసు తీసుకురావడం, అతను దానిని పక్కన పెట్టడం, ఆమె స్వీట్స్ అందివ్వబోవడమూ కార్తికేయ తిరస్కరించడమూ అయిపోయేక...

మనోజ్ఞను మనోజ్ఞంగా చుట్టేసాడు. అద్దంలో రెండు ప్రతిబింబాలు.. రెండు శరీరాల పెనవేత స్పష్టంగా కనిపిస్తోంది.

ఫస్ట్‌టైమ్..

రెండు శరీరాల మధ్య వుండే మాగ్నటిక్ పవర్‌ని చూస్తున్నాడు అతను.

''మనూ...స్త్రీ పురుషుల్లో.. ఐ మీన్ మొగుడూ పెళ్ళాల్లో ఎవరు మెటల్, ఎవరు మాగ్నటిక్..''

''మొగుడూ పెళ్ళాలు మెటల్స్.. వాళ్ళ మధ్య వుండే ప్రేమ, కోరిక, దాని తాలూకా ఉధృతి మాగ్నటిక్.. అయస్కాంతం..అదే రెండు శరీరాలను అతుక్కునేలా చేస్తుంది. ఇ..లా'' అంది అతనికి దగ్గరగా వచ్చి.



## అంకితభావం

సినిమా షూటింగ్స్‌లో వచ్చే చిన్నచిన్న మనస్పర్థలు తారలకి మనస్తాపాన్ని కల్గిస్తాయి. వివిఎన్ ఆదిత్య దర్శకత్వంలో రూపొందుతున్న 'మనసు మాట వినదు' చిత్రం షూటింగ్‌ని పూర్తిచేసుకుని జనం ముందుకి రానుంది. ఈ తక్కువ బడ్జెట్‌లో రూపొందిన ఈ చిత్రానికి ఐతే ఫేం సంగీత దర్శకుడు కళ్యాణీ మాలిక్ సంగీతాన్ని సమకూర్చారు. అంకిత హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం ఆమెకి మంచి బ్రేక్‌నిస్తుందని భావిస్తున్నారు. చూద్దాం గత ఏడాది కంటే ఈ ఏడాది అంకితకి మంచి ఆఫర్లు తెచ్చిపెడుతుందేమో!

''నీకు చాలా యిష్టమైన విషయం ఏమిటి?'' అడిగాడు- ఆమె నడుం ఒంపును తడుతూ, ఆమె హృదయతంత్రుల్ని మీటుతూ.

''ఇష్టంగా..చాలా యిష్టంగా.. ఇలా మిమ్మల్ని గట్టిగా వాటేసుకోవడం.. ఈ కౌగిలిలోని సెక్యూర్డ్ ఫీలింగ్‌ని సొంతం చేసుకోవడం..''

''చాలా యిష్టం లేని విషయం..''

''ఈ టైంలో ఇలాంటి టైం వేస్ట్ మాటలు మాట్లాడ్డం'' చప్పున అతని నోరు మూత పడింది. ఆ తర్వాత అతని పెదవులు అన్‌లాక్ అయ్యాయి. ఎగిరెగిరి పడే కోరిక గొళ్ళాలు తొలగిస్తూ వెళ్తున్నాడు.

''ఈ ఫస్ట్‌నైట్... ఏదైనా ఓ కోరిక కోరుకో.. మన జీవితాంతం గుర్తుండే కోరిక... ఫ్లాట్.. గోల్డ్.. క్యాష్.. శారీస్..'' తనెంత బుద్ధిగా చివరి మూడు పదాలు పలికిందీ కాసేపట్లోనే అర్థమైంది అతనికి.

''వాటికన్నా విలువైన, యిష్టమైన కోరికోటుంది''

''చెప్పు మనూ... అదెంత కష్టమైనా సరే..''

''ఇదే కాలం?'' అడిగింది మనోజ్ఞ.

''మండే ఎండాకాలం..'' ఈమాత్రం తెలియదా అన్నట్టు చెప్పాడు కార్తికేయ.

''నాకు జోరున వర్షం కురుస్తూంటే.. ఆ వర్షాన్ని ఎంజాయ్ చేస్తూ మొదటిరాత్రి జరుపుకోవాలని కోరిక..''

''వ్వా..ట్.. అంటే వర్షాకాలం వరకూ ఆగాలా.. మన ఫస్ట్‌నైట్ కోసం..'' అసహనం కన్నా, భయమే ఎక్కువ కనిపించింది అతని గొంతులో.

''వర్షాకాలంలో ఫస్ట్‌నైట్ చేసుకోవడం లాంటి కోరిక... ఏ మొగుడైనా తీరుస్తాడు.. నిప్పులు చెరిగే ఎండాకాలంలో.. వర్షం కురిసే వేళ ఫస్ట్‌నైట్ అరేంజ్ చేయడమే నా మొగుడు తీర్చే కోరిక.. వర్షాకాలం వరకూ నన్ను పస్తు వుంచి, వర్షాకాలంలో ఫస్ట్‌నైట్ ఏర్పాటు చేయడంలో మీ గొప్పేమిటి?''

''ఒట్టు..వర్షంలోనే మన ఫస్ట్‌నైట్.. అదీ ఈ సమ్మర్‌లోనే'' అన్నాడు ఆమె నుదురు మీద ముద్దుపెట్టి.

''మీ యిష్టం..ఒట్టు గట్టున పెట్టి, తప్పు చేసినా నాకు అభ్యంతరం లేదు'' అతని కోసం శరీరాన్ని పరిచి అంది.

అదిగో...అప్పుడు ఆలోచనలో పడ్డాడు కార్తికేయ.

★ ★ ★

మండు వేసవిలో వర్షం కురిసేదెట్లా.. మేఘమథనం అట్టర్ ఫ్లాపయింది.

ఓ అసిస్టెంట్ డైరక్టర్‌ని వర్షం కురిసే ఉపాయం చెప్పమంటే, ఫైరింజన్ల హెల్ప్ తీసుకోమన్నాడు. సినిమాల్లో కృత్రిమ వర్షం ఎలా వుంటుందో ఎక్స్‌ప్లెయిన్ చేసాడు. కానీ అది ఓ చిన్న ప్రాంతానికే పరిమితం.. పైగా ఫైరింజన్ వాళ్ళను పక్కన పెట్టుకొని, శోభనం జరుపుకుంటే ఏం బావుంటుంది?

తను.. తన బెటరాఫ్.. బెస్టాఫ్ కోరిక తీర్చకపోవడమేమిటి? అలా ఆలోచిస్తున్న సమయంలో అతడ్ని రక్షించిందో చిత్తుకాగితం.

బెడ్‌రూమ్‌లోని వార్డ్‌రోబ్‌లో ఓ కాగితమ్ముక్క కనిపించింది. చిరపుంజిలో అత్యధిక వర్షపాతం.. సంవత్సరానికి మూడు వందల అర్వై అయిదురోజుల వర్షం.

యాహూ...

★ ★ ★

చిరపుంజి.

అడవి మధ్య కాటేజీ.. గ్లాసు గోడలు.. వర్షం జోరున కురుస్తోంది.

వెదురు కర్రలతో తయారుచేసిన మంచం.. ఆకులతో తయారైన పరుపు.. ప్రకృతి సైతం కోరికతో వెచ్చబడిన.. కాటేజీలోని జంటను చూసి చల్లబడి... ఆపై ఇష్టపడి.. వర్షాన్ని కురిపించినట్టు..

ఆమె అభ్యంగన... అతను పురుషుడు... సిగ్గూ, బిడియమూ ఓ మూలన అచ్చాదనలై పడి వున్నాయి.. బెదురూ, భయమూ... గాలిలో కలిసిపోయాయి.

ఆమె రెండు చేతులు చాచి అతడ్ని ఆహ్వానిస్తూంది.

ఆమె అనాచ్ఛాదిత మేని మెరుపు చూసి, ఓ తటిల్లత సిగ్గుతో కళ్లు మూసుకుంది.

ఆమె అందం అతనికి మాత్రమే సొంతమని.

వెలుతురు కళ్లు మూసుకొని, చీకటిని ఆశ్రయించింది. లలిత లావణ్యం.. సున్నిత సుకుమారమూ.. చందన చర్చితమూ.. అభ్యంగనంలో ఇనుమడించిన సౌందర్య మాధుర్యమూ.. స్పృశిస్తూ, ఆమె అందాన్ని ఆస్వాదిస్తూ, కోరికలను శ్వసిస్తూ, అనుభవాల ఉఛ్వాసాలను, అనుభూతుల నిశ్వాసాలను గుండె గదిలో భద్రపరుస్తూ.. క్షణాలకెంత ఆత్రమో.. వర్షం చినుకుల మల్లే నేలలో యింకిపోయాయి. నిమిషాలకెంత ఉద్వేగమో.. కోరికల సెలయేరులా కలిసిపోయాయి.

గడిచిన గంటల కెంత గడుసుదనమో.. ఆ గదిలోనే కరిగిపోయినా... బద్ధకంగా అక్కడే వుండిపోయాయి. వర్షం హర్షమై కురుస్తూనే వుంది. మూడు రాత్రులు ముప్పయి కలయికలై వర్ధిల్లుతూనే వున్నాయి.

''ఐ లవ్ యూ మైడియర్ హబ్బీ.. నాకోసం చిరపుంజినే హనీమూన్‌గా మార్చారు. థాంక్యూ..'' అతడ్ని చుట్టేస్తూ అంది మనోజ్ఞ.

'చివరి క్షణాల్లో కనిపించిన ఓ కాగితం ముక్కకే థాంక్స్ చెప్పాలి' మనసులో అనుకొని మరోసారి ఆమెను చుట్టేసి, నేలమీద పరిచిన కార్పెట్‌నే పాన్పుగా మారుస్తూ అనుకున్నాడు కార్తికేయ. 'అవును. మీరు నా కోరిక తీర్చడానికి పడే పాట్లు చూసేక, అలా అని మీరు ఓడిపోవడం భరించలేక... ఎప్పుడో చిన్నప్పుడు చదివిన సోషల్ బుక్కులోని కాగితమ్ముక్కను మీకు కనిపించేలా చేసింది నేనే' అని చెప్పలేదు మనోజ్ఞ.

భార్య కోరిక తీర్చాలన్న అతని తపన కన్నా.. తనకేదీ ఎక్కువ కాదు.. అతనన్నా.. అతని ప్రెజెన్స్ అన్నా తనకిష్టం.. ఎంతిష్టమంటే.. ఆమె అతన్ని చుట్టేసింది... గట్టిగా... అంతిష్టం. ☆



## బిపాషా భావాలు

ఎప్పుడూ ఆలోచనల్లో కొత్తదనంతో కన్పించే బిపాషా 'నాకు నా పాత్ర ఎలాంటిదో కావాలి. అంతేగానీ అది భారీ బడ్జెట్ చిత్రమా, చిన్న బడ్జెట్ చిత్రమా అనేది ముఖ్యం కాదు' అని తన భావాల్ని వెల్లడిచేస్తోంది. మునుపటికంటే కెరీర్ గురించి ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్న బిపాషా కొత్త సంవత్సరంలో తాను మరిన్ని చిత్రాల్లో నటించి జనాన్ని మెప్పించగలనని ఆశాభావంతో ఉంది.